## కెపిహెచ్బిలో స్పా సెంటర్ల

# ముసుగులో వ్యభిచారం



విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసిన కూకట్ పల్లి పోలీసులు, ఏ హెచ్ టి యు బృందం

మసాజ్ సెంటర్లలో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు కఠిన చర్యలు తప్పవు

7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం 12, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



## శ్రీరామ్ నగర్ లో

# భారీ అక్రమ నిర్మాణాలు

- అవినీతి అక్రమాలు చేసే అధికారులు సేఫ్...
- ఏసీపీ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు
- అవినీతి అధికారులు ఉన్నంతవరకు అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉంటాయి

శేరిలింగంపల్లి,మార్చ్ 11 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో శ్రీరాంనగర్ లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రము నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీరు భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతోపాటు అక్రమ నిర్మాణాలు జరుగకుండా పర్యవేక్షించడంలో విఫలమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నారా లేదా? లేదా పర్యవేక్షించి అక్రమ నిర్మాణము అని తెలితే ముడుపులతో సరిపెట్టుకుంటున్నారా? జిహెచ్ఎంసి సర్కిల్ 49 కు కూత వేటు దూరములో ఉన్న శ్రీరామ్ నగర్ లో చాలా అక్రమ నిర్మాణాలు

5లో.

## వంట గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం ఆందోళన..



- యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు మోపొద్దు : పి. గణేష్..

మల్లాపూర్, మార్చి 11 (ప్రజాజ్యోతి): యుద్ధ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం నాయకుడు పి. గణేష్

## ఇఫ్తార్ విందు ఐక్యతకు ప్రతీక

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చేవెళ్లలో ఘనంగా ఇఫ్తార్ విందు





# బోయిన్ చెరువును కప్పేసిన గుర్రపుడెక్క

5లో..

# బీరప్ప గడ్డ డివిజన్లో 28 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**- చిలుకనగర్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**





**ఉప్పల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి** బీరప్ప గడ్డ డివిజన్లోని శ్రీ రాఘవేందర్ నగర్ కాలనీలో మరియు రాఘవేంద్ర నగర్ ఈస్ట్ కళ్యాణపురి కాలనీలో 28 లక్షల రూపాయలతో పలు సీసీ రోడ్డు పనులకు ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బీరప్ప గడ్డ డివిజన్లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఇంకా చేయవలసిన పనులన్నీ కూడా ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతామని ఎక్కడ కూడా మట్టి రోడ్లు లేకుండా అన్ని సిసి రోడ్లుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని అన్నారు, అనంతరం మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో సుమారు 126 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని సుమారు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నామని మిగిలిన 10 శాతం పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని ఎన్నికల సమయాన ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు, ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, మాస శేఖర్, ఎండి షఫీ ఎండి హనీఫ్,ఎండి గౌస్,శ్యామ్, జిల్లెల్ల ప్రవీణ్, బాలు,మార్కొ శీను, రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మోహన్ రెడ్డి ప్రొఫెసర్ రాములు, అజయ్, ముకుందరావు, డాక్టర్ గావాలి, రాజేంద్రప్రసాద్,గోపి, జానకి, శారద, సుదేశ సింగ్, రంజిత్,అశోక్, శ్రీనివాసరావు, గంగాధర్ గౌడ్ సుధాకర్ రెడ్డి, సందీప్, మురళీకృష్ణ ,కిరణ్, మాధవరావు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అగ్నిప్రమాదం..

**-సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం..**






**కాప్రా, మార్చి 11 (ప్రజాజ్యోతి)** కాప్రా సర్కిల్ పరిధిలోని సౌత్ కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కార్యాలయం నుంచి మంటలు ఎగసిపడుతున్నట్లు గమనించిన అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో కార్యాలయంలోని ఫర్నిచర్, పత్రాలు మరియు ఇతర సామగ్రి దగ్ధమై సుమారు రూ. 8 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అసోసియేషన్ సభ్యుల వివరాల ప్రకారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల వరకు కార్యాలయంలో ఉన్నామని, అనంతరం ఇంటికి వెళ్లిన తర్వాత ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి, దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వంట గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం ఆందోళన..

**- యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు మోపొద్దు : పి. గణేష్..**



**మల్లాపూర్, మార్చి 11 (ప్రజాజ్యోతి):** యుద్ధ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం నాయకుడు పి. గణేష్ తీవ్రంగా విమర్శించారు. అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ వంట గ్యాస్ ధరలను పెంచడం సామాన్య ప్రజలపై అదనపు భారాన్ని మోపడం అవుతుందని ఆయన అన్నారు. వంట గ్యాస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం నాచారం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌పై రూ. 60, కమర్షియల్ గ్యాస్‌పై రూ. 114 ధరలను పెంచడం అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచి మరింత భారాన్ని మోపుతోందని విమర్శించారు. వెంటనే వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కావు ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధానికి దిగడం సమంజసం కాదని పి. గణేష్ అన్నారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కాదని, శాంతి చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. యుద్ధాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత ఏర్పడి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రభావం సామాన్య ప్రజలపై తీవ్రంగా పడుతోందని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి కోసం యుద్ధాలను నిలిపివేసి చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బాలరాజ్, ఎల్లేష్, నర్సింహా, సంజీవ్, పాండు, రాజయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ



**తలకొండపల్లి మార్చ్11 (ప్రజాజ్యోతి):** వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులందరూ ఆరుతడి పంటలపై ద్రుష్టిసారించాలని ఉద్యాన శాఖ అధికారి హిమబిందు తెలిపారు. తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి హిమబిందు మాట్లాడుతూ... ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు అందించే సబ్సిడీలపై అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు .కూరగాయలు,పండ్ల తోటలు,ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటల సాగు ద్వారా మార్కెట్‌లో మంచి ధర లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సీతారాం,పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు రబ్బానీ,రైతులు మల్లె మొగ్గలు వెంకటయ్య,బొచ్చుపల్లి రాములు,టేకురి రాములు,మేలిగిరి రాములు,లక్ష్మణ్,రమేష్,నవీన్, మల్లెమొగ్గల యాదయ్య తదితరులు ఉన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్



**ఉప్పల్ మార్చి 11 ప్రజా జ్యోతి** నాచారం డివిజన్ భవాని నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించిన రాజీవ్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సుమారు 6 నెలల క్రితం నాచారం డివిజన్ కార్పొరేటర్ గా శాంతి సాయిజెన్ శేఖర్ ఉన్న సమయంలో సుమారు 42 లక్షల రూపాయలు భవాని నగర్ లో భూగర్భతనేజి నిర్మాణం కొరకు విధులు మంజూరు చేయించడం జరిగింది మంజూరైన పనులు ఒక్కొక్కటిగా చేస్తూ రావడం జరిగింది చివరగా భవాని నగర్ వీధి నెంబర్ 3 4 లలో కొన్ని అనివార్య కారణాలవల్ల పనులు ప్రారంభించడం లేట్ అయింది. దీనికి సంబంధించిన సమస్యలను స్థానిక భవాని నగర్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తో అలాగే జలమండలి డీజీఎం వేణుగోపాల్ మేనేజర్ రోహిత్ వర్క్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తో కలిసి కాలనీలో పర్యటించి సమస్యను పరిష్కరించడం జరిగింది తక్షణమే పనులు ప్రారంభించాలని తొందరలోనే పూర్తి చేస్తే ఇప్పటికే 55 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయి ఉన్నాయని డ్రైనేజీ నిర్మాణం పూర్తి కాగానే రోడ్లు వేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సురేందర్ ఆనంద్ రాయుడు వాసు మరియు సివరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## రెస్టారెంట్ ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి డైమండ్ పాయింట్ ప్రాంతంలోని అక్బర్ రోడ్‌లో రోనక్ పాల్ సింగ్ నూతనంగా ఏర్పాటు చేసిన "మఖన్ షా ఫ్యామిలీ రెస్టారెంట్" ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెస్టారెంట్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార అభివృద్ధితో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, మారుతి గౌడ్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి ఎస్‌ఎచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన జానకి రామ్ రెడ్డి



**తలకొండపల్లి మార్చ్11 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఫ్యూచర్ సిటిలో భాగంగా తలకొండపల్లి మొట్టమొదటి ఎస్‌ఎచ్‌ఓగా వి. జానకి రామ్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తావున్నారు .ప్రజ లు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేయవచ్చని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిం చే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలు, పేకాట ,గుట్కా,గంజాయి,అక్రమ బెల్ట్ షాపులుపై ఉక్కు పాదం మోపనున్నట్లు వారు కొనియాడారు .ప్రజలు,రాజకీయ నాయకులు,ప్రజాయువజన,కుల సంఘాల నాయకుల సహకారంతో మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేత



**తలకొండపల్లి మార్చ్11 (ప్రజాజ్యోతి):** కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో తలకొండపల్లి మండల జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ తన ఉదారతను చాటుకున్నారు. గుడి నిర్మాణ సహకారం కోసం జూలపల్లి సర్పంచ్ రూ. 10 వేల రూపాయలు నగదును విరాళంగా బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులు,దాతలు మరింత ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. అనంతరం లింగంధన గ్రామ సర్పంచ్ నాగిళ్ళ వెంకటేష్,జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,వార్డు సభ్యులు అల్లాజి గౌడ్‌లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామ నాయకులు పి. నర్సింహ,కె. శివ,బి. సాయి తదితరులు ఉన్నారు.

## కౌకుర్ నివాసి బబ్లూ యాదవ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**అల్వాల్ మార్చ్ 11 (ప్రజా జ్యోతి)** కౌకుర్ గ్రామానికి చెందిన బబ్లూ యాదవ్ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుండి మంజూరైన చెక్కును తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ శ్రీ నందికంటి శ్రీధర్ గారి చేతుల మీదుగా ఈ రోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందించడం ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పవన్ కుమార్, మల్లేశ్ యాదవ్, నామ్ దాస్, బుజ్జి, వెంకట్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ సమావేశం





**ఉప్పల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి** బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో బుధవారం నోవా బంకెట్ హాలులో విస్తృత కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు నందనం దివాకర్ పాల్గొన్నారు. రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశాల మేరకు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రశిక్షణ కార్యశాల నిర్వహణ రానున్న జిహెచ్‌ఎంసి ఎన్నికల తయారిపై, మాట్లాడారు. శిక్షణ తరగతులకు తప్పకుండా హాజరు కావాలని రాబోయే జిహెచ్‌ఎంసి ఎన్నికలకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టడ్ కార్పొరేటర్ మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ చిలుకానగర్ డివిజన్ సీనియర్ నాయకులు గోనె అంజయ్య, ప్రవేశ్ సింగ్, వైద్యుల వీరారెడ్డి , కంచర్ల భరత్ రెడ్డి , గొట్టం గోపాల్ రెడ్డి , జగదీష్ జోషి , గొట్టిముకల ప్రదీప్, ప్రధాన కార్యదర్శులు తన్నీరు కొండల్ రావు, పెరుమాళ్ శివకుమార్, నాయకులు పొడిశెట్టి శ్రీనివాస్, కావలి నర్సింహ్మా , మాధవేని మమత, దొంతి ప్రభావతి, పిట్ల శ్రీనివాస్, మడిపడిగ శ్రీనివాస్, అశ్విన్ భద్ర , పారుపాటి రామ్ రెడ్డి, ఎక్కలదేవి నర్సింహ్మలు, కొట్టం ఉపేందర్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి , ఆరగంటి రాజేష్, సీకూరి కృష్ణ, గుర్రాల మల్లేష్ , గంజి శ్రీకాంత్ , శ్రీరామ్ యాదవ్ , సింగం కవిత, రాచకొండ శివకుమార్, సుమన్ నాయక్, పస్తం సురేష్, రేషం మనోజ్, కొంగరి రామచందర్, వెంకట్ యాదవ్ , రామరాజు ముదిరాజ్ , తమ్మల సాయి , రామకృష్ణ గౌడ్ , నాంపల్లి అశోక్, ముదిగొండ శ్రీకాంత్ , గువ్వల భరత్, జైమ్స్ , సాహు, కార్తిక్ రెడ్డి , గుణకర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు

### - బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బొబ్బ నవతారెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండలంలో మొదట, రెండవ, మూడవ స్థానంలో ఉతిర్ణులైన విద్యార్థులకు బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ తరపున బహుమతులు అందజేస్తాం. శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో ఉన్న వేముకుంట ఉర్దూ మీడియం స్కూల్లో బుధవారం బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి వేముకుంట ఉర్దూ మీడియం స్కూల్లో పదవ తరగతి పరీక్షలకు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష రాసేందుకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, స్కేలు మొదలగు వస్తువులన్నీ అందజేయడం జరిగినది. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,,,,, అందరూ పాస్ అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ శేర్లింగంపల్లి మండలంలో మొదటి, రెండవ, మూడవ, స్థానంలో వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తానని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం.డి గౌస్, ప్రకాష్, చందర్రావు, అనంతరెడ్డి, షబానా, బాబా మరియు స్కూలు ప్రధాన ఉపాధ్యాయురాలు, స్కూల్ టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవడం జరిగినది.

# పట్టణ పరిశుభ్రతే లక్ష్యం

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
### - ప్రజాపాలన-
### -ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు
### - ఇందిరమ్మ ఇళ్ల పనులకు ప్రారంభం



**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):** పట్టణాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లిలిలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డుల్లో బుధవారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే మున్సిపల్ సిబ్బందితో కలిసి కాలనీలు, రహదారులను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం,వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు దవల్గారి గోపాల్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, శైలజ ఆగిరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9వ వార్డులో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ పరిశుభ్రతలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, వెంకటేశం గుప్తా, పడాల ప్రభాకర్, కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, విజయ్, ధవల్గారి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, లియాకత్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# రైల్ నగర్ కాలనీలో పాదయాత్ర.. సీసీ రోడ్ల అభివృద్ధికి చర్యలు -

## - రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్ మార్చ్ 11 (ప్రజా జ్యోతి)** మచ్చబొల్లారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైల్ నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 ం 191 ఇన్‌చార్జ్ శ్రీ రాజ్ జితేందర్ నాథ్ నేడు పాదయాత్ర నిర్వహించి కాలనీలో అవసరమైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ కాలనీలో ఉన్న పౌర మౌలిక వసతుల అవసరాలపై వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్ నగర్ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు మరియు కాలనీ నివాసులు పాల్గొన్నారు. తదుపరి, న్యూ బంజారా కాలనీ నివాసులతో కలిసి ఎంఎంసీ జోనల్ కమిషనర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ గారిని కలసి కాలనీలో కొత్త సీసీ రోడ్ల మంజూరు కోసం వినతిపత్రం అందజేశారు. అదే సమయంలో ప్రెసిడెన్సీ కాలనీ నివాసుల తరఫున ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని కూడా జెడ్సీ కి అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం మల్కాజిగిరి జడ్పీ బాయ్స్ హై స్కూల్‌ను సందర్శించిన రాజ్ జితేందర్ నాథ్ గారు, పరీక్షలు సమీపిస్తున్న



నేపథ్యంలో (500) మందికి పైగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు మరియు స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ శ్రీ ప్రేమ్ కుమార్ గారు, అలాగే మల్కాజిగిరి నాయకులు వెంకటేష్ యాదవ్, కపిల్, సతీష్, సంపత్ గౌడ్, శ్రీరామ్ యాదవ్, సంతోష్, రామ్ దాస్, గణేష్, రాజు, అమర్, అజయ్, కిషోర్, సురేష్ సింగ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# మెడిసిటీ ఇన్స్టిట్యూట్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మేడ్చల్, మార్చి 11 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఇన్టిట్యూట్ ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. షేర్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పియస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ గైనకాలజిస్టు, ది ఆబ్స్టెట్రిక్స్ ం గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షురాలు డా. జయంతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. పియస్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి జరుపుకునే ఒక ముఖ్యమైన దినోత్సవమని అన్నారు. అనంతరం షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె. శివరామకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ప్రవేశిస్తున్నారని ముఖ్యంగా వైద్య సంబంధిత రంగాలలో నానాటికీ వీరి పాత్ర ఎక్కువగా ఉందన్నారు. ఎంతో కష్టపడి వైద్య సంబంధిత రంగాలలో ప్రవేశిస్తున్న మహిళలు తమను తాము నిరూపించుకొంటూ రాణించాలని పేర్కొన్నారు. డా. జయంతి రెడ్డి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల క్రితంతో పోలిస్తే నేటి మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు మెండుగా లభిస్తున్నాయన్నారు. పురుషులతో సమానంగా పోటీ పడుతున్న నేటి మహిళలు ధీటుగా పని చేస్తూ మంచి పేరు సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు చెందిన మహిళా వైద్యులు, సిబ్బంది, విద్యార్థినులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో డా. దేవేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపాల్, డా. శైలేంద్ర, డా. సి. గీత, డా. బి. కల్పన, డా. కిరణ్మయి. డా. దీపిక, డా. కృతి, డా. మృణాళిక, ఎంబిబిఎస్, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకురహిత సమాజ నిర్మాణంలో మీడియాది కీలకపాత్ర

## - ధూమపాన దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి
## - 'నో స్మోకింగ్ డే'పై వర్క్‌షాప్‌లో వక్తలు
## - పీఐబీ ఆధ్వర్యంలో మీడియాకు వర్క్‌షాప్







**11 మార్చి , 2026** ధూమపానం వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి మీడియా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. 'నో స్మోకింగ్ డే' (ప్రతి ఏడాది మార్చి రెండో బుధవారం) సందర్భంగా బుధవారం కవాడిగూడలో పత్రికా సమాచార కార్యాలయం(పీఐబీ).. వార్త(మీడియా వర్క్‌షాప్) కార్యక్రమం నిర్వహించింది. ధూమపానం వల్ల నష్టాలు, నో స్మోకింగ్ డే ప్రాముఖ్యత, ధూమపాన నివారణలో మీడియా పాత్ర వంటి అంశాలపై పీఐబీ–హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌టీఈపీ) ఐఈసీ అధికారి శ్రీ ఎస్, జితేంద్ర హాజరై ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ మాట్లాడుతూ... ధూమపానం, పొగాకు వినియోగం వల్ల క్షయ సహా అనేక వ్యాధుల ముప్పు పెరుగుతుందని, శరీరంలోని కీలక అవయవాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. క్షయ వ్యాధికి పొగాకు వినియోగం ఆజ్యం పోస్తోందని, క్షయ బాధితుల్లో 8 శాతం మంది పొగాకు అలవాటు ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయని గుర్తుచేశారు. ధూమపానం, మద్యపానం, అతిగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వాడటం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోయి, త్వరగా వ్యాధుల బారిన పడతారని తెలిపారు. పొగాకు వ్యసనాన్ని మానుకోవాలనుకునే వారు నేషనల్ టొబాకో క్విట్‌లైన్ సర్వీసు టోల్ ఫ్రీ నెంబరు 1800 112 356కు ఫోన్ చేసి, సలహాలు పొందొచ్చని సూచించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌టీఈపీ) ఐఈసీ అధికారి శ్రీ ఎస్. జితేంద్ర మాట్లాడుతూ... ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగం సమాజానికే నష్టమని అన్నారు. ధూమపానం చేసే వారి ఆరోగ్యానికి ఎంత నష్టమో, ఆ పొగను పీల్చే ఇతరుల ఆరోగ్యానికి కూడా అంతే నష్టమని పేర్కొన్నారు. పొగాకు వాడేవారిలో క్షయవ్యాధి ముప్పు కూడా ఎక్కువ అని అన్నారు. క్షయవ్యాధి పట్ల సమాజంలో ఉన్న దురభిప్రాయం, వ్యాపిస్తున్న తప్పుడు సమాచారాన్ని తగ్గించేందుకు మీడియా కృషి చేయాలని కోరారు. పీఐబీ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ మాట్లాడుతూ... పొగాకు ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని, వినియోగంలో రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. పొగాకు వ్యసనాన్ని తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం(ఎన్‌టీసీపీ) చేపట్టిందని, సీఓటీపీ చట్టం చేసిందని గుర్తుచేశారు. ధూమపానం వంటి వ్యసనాలను నివారించడానికి ప్రజాభాగస్వామ్యం కీలకమని, ఇందుకోసం అవగాహన కల్పించడానికి మీడియా కృషి చేయాలని కోరారు.

పీఐబీ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ... చైనా తర్వాత ధూమపానం చేసే వారు భారత్‌లోనే ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో 28% మంది ధూమపానం చేస్తుండగా, పరోక్ష ధూమపాన ప్రభావం 42% మందిపై ఉంటోందని గణాంకాలు చెప్తున్నాయని అన్నారు. ధూమపానం, పొగాకు వినియోగం భవిష్యత్తుకు ప్రమాదంగా మారుతోందని అన్నారు. వీటి నివారణకు కేంద్రం నషా ముక్త్ భారత్ చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పొగాకు నిర్మూలన స్వచ్ఛంద కార్యకర్త, టొబాకో కంట్రోల్ హీరో అవార్డుగ్రహిత మాచన రఘునందన్ మాట్లాడుతూ... ధూమపానం నిర్మూలనలో సమాజంలోకి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సీబీసీ) అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**అల్వాల్ మార్చ్11(ప్రజా జ్యోతి)** మేడ్చల్ జిల్లాలోని అత్యాచారం మరియు పోక్సో (పిఓ సి ఎస్ ఓ) చట్టం కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన గౌరవనీయ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు ఒక కీలక తీర్పును వెలువరించింది. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన అత్యాచారం మరియు పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. వివరాల ప్రకారం, అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 275/2024గా నమోదు చేసిన కేసు (ఎస్.సి. నం. 417/2024) పై ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శ్రీ వెంకటేష్ గారు విచారణ జరిపి తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడు ఆర్. జి. నారాయణపై భారతీయ దండన చట్టం (ఐపిసి) సెక్షన్లు 376(2)(n), 376(3)తో పాటు పోక్సో చట్టం 2012లోని సెక్షన్లు 9(ట), 9(ఎ) తీ/ష 10 కింద కేసు నమోదు చేయబడింది.

విచారణ అనంతరం నిందితుడైన ఆర్. జి. నారాయణను దోషిగా తేల్చిన కోర్టు అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ?10,000 జరిమానా విధించింది. అంతేకాకుండా బాధితురాలికి ?2,00,000 పరిహారం చెల్లించాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి. ప్రభాకర్ రెడ్డి సమర్థంగా వాదనలు వినిపించి కేసును విజయవంతంగా నడిపించారు. కేసు దర్యాప్తును ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ రాహుల్ దేవ్ చేపట్టగా, అల్వాల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్ హెచ్ ఓ ) ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రశాంత్ పర్యవేక్షణలో విచారణ కొనసాగింది. కోర్టులో సమన్వయకర్తగా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ శ్రీ పి. ఉప చారి వ్యవహరించారు. ఈ కేసులో నిందితుడికి కఠిన శిక్ష విధించడం ద్వారా బాధితురాలికి న్యాయం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలకు పాల్పడే వారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని వారు పేర్కొన్నారు.

# కెపిహెచ్బిలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచారం

## విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసిన కూకట్ పల్లి పోలీసులు, ఏ హెచ్ టి యు బృందం
## మసాజ్ సెంటర్లలో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు కఠిన చర్యలు తప్పవు



**కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి భాగ్యనగర్‌లోని చార్మ్ బ్యూటీ స్పా నుండి, స్పా సేవల ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్ పల్లి పోలీసులు, ఏ హెచ్ టి యు బృందం సోదాలు నిర్వహించారు. ఈ దాడిలో రిసెప్షన్ కౌంటర్ వద్ద ఇద్దరు మహిళలు, ఒక పురుషుడిని (నిర్వాహకులను) పట్టుకొని గదులలో సోదాలు నిర్వహించగా ఆరుగురు మహిళ బాధితులను, ఒక విటుడిని పట్టుకున్నారు. సంఘటన స్థలం నుండి నాలుగు స్మార్ట్ మొబైల్ లు, రూ. 9100 నగదు, ఏడు ఖండం లను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టారు. స్పా లేదా వెల్‌నెస్ సేవల ముసుగులో వ్యభిచారం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని కూకట్‌పల్లి పోలీసులు స్పా, మసాజ్ సెంటర్ యజమానులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. అన్ని స్పా, మసాజ్ సెంటర్ యజమానులు సంబంధిత అధికారుల నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లు, ఇతర అవసరమైన ధృవపత్రాలను కలిగి ఉండాలని ఆదేశించారు. ఏదైనా స్పా లేదా మసాజ్ సెంటర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు లేదా చెల్లుబాటు అయ్యే అనుమతులు, ధృవపత్రాలు లేకుండా పనిచేస్తున్నట్లు తేలితే, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. సంబంధిత విభాగాల ద్వారా సంస్థలను మూసివేస్తారు. స్పాలు, మసాజ్ సెంటర్లు, లాడ్జీలు లేదా ఇతర సంస్థలలో అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలని కూకట్‌పల్లి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మేడ్చల్ వారియర్స్ క్రికెట్ టోర్నీ సెమీ ఫైనల్ కు దూసుకెళ్లిన కిష్టాపూర్ టీం



**మేడ్చల్, మార్చి 11(ప్రజాజ్యోతి):** మేడ్చల్ సర్కిల్ పరిధిలో మేడ్చల్ వారియర్స్ క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరంగా సాగుతుంది. ఈ నెల 9వ తేదీన ప్రారంభించిన క్రికెట్ టోర్నీ నేటితో ముగియనుంది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో మారుతి మేడ్చల్ టీమ్, కిష్టాపూర్ టీములు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన మారుతి మేడ్చల్ టీం ఆరు ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి 74 పరుగులు చేసింది. చేదనలో బ్యాటింగ్ దిగిన కిష్టాపూర్ టీం కేవలం 4.4 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని చేదించారు. ఓపెనర్లు సతీష్ 3 సిక్సులు, 3 ఫోర్ లతో 36 పరుగులు చేయగా, లెఫ్ట్ అండర్ బ్యాట్స్మెన్ జాన్ కేవలం 15 బాల్స్ లలో 2 సిక్సులు, 5 ఫోర్ లతో వీర విహారం చేశారు. దీంతో కిష్టాపూర్ టీం సెమీస్ లో అడుగు పెట్టింది.

## పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

### -మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్



**శామీర్ పేట్, మార్చి 11,(ప్రజాజ్యోతి)** పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యతని, మూడుచింతలప ల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్ అన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కొల్తూరు వార్డ్ కార్యాలయం నందు వైస్ ఛైర్పర్సన్ తో కలిసి శ్రమదానంలో రోడ్లను శుభ్రం చేయడం జరిగింది. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా లేకపోతే డెంగీ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నదని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది కష్టం వెలకట్టలేనిదన్నారు. పరిశుభ్రతతో పాటు పచ్చదనం కూడా ఎంతో అవసరమన్నారు. పచ్చదనం కోసం మొక్కలు నాటాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉషా, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ గౌతమి, రాజేశ్వర్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, వార్డ్ కౌన్సిలర్లు +. మహేశ్వరి, జ్యోతి, రమేష్ , మాజీ ఉపసర్పంచ్ వీ. రాంరెడ్డి, మరియు గ్రామస్తులు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కొత్త బోరుబావి ఏర్పాటు చేయాలి

### - సర్పంచ్ జుట్టు రామస్వామి

### - కొత్త బోరుబావి ఏర్పాటుకు ఆర్డీఓకు గ్రామస్తుల వినతి



**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):** నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అంతారం గ్రామ పంచాయతీకి చెందిన బోరుబావి తొలగిపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య నెలకొన్నదని గ్రామ సర్పంచ్ రామస్వామి తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బోరుబావి ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పరిధిలో జరుగుతున్న రహదారి విస్తరణ పనుల సమయంలో గ్రామ పంచాయతీకి చెందిన బోరుబావి తొలగిపోవడంతో గ్రామ ప్రజలకు అందుతున్న తాగునీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఈ బోరుబావి ద్వారానే గ్రామ ప్రజలు తాగునీరు వినియోగించుకుంటుండగా అది తొలగిపోవడంతో ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గ్రామస్తుల సమస్యను గుర్తించి వెంటనే కొత్త బోరుబావి ఏర్పాటు చేయాలని సర్పంచ్ జుట్టు రామస్వామి కోరారు. ఈ సమస్యను పరిష్కరించి పరిశీలించి గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్ బాబు, వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్, నాయకులు చాకలి సుధాకర్, వెంకటేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ లో భారీ అక్రమ నిర్మాణాలు

- అవినీతి అక్రమాలు చేసే అధికారులు సేఫ్...
- ఏసీపీ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు
- అవినీతి అధికారులు ఉన్నంతవరకు అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉంటాయి







**శేరిలింగంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో శ్రీరాంనగర్ లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రము నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీరు భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతోపాటు అక్రమ నిర్మాణాలు జరుగకుండా పర్యవేక్షించడంలో విఫలమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నారా లేదా? లేదా పర్యవేక్షించి అక్రమ నిర్మాణము అని తేలితే ముడుపులతో సరిపెట్టుకుంటున్నారా? జిహెచ్ఎంసి సర్కిల్ 49 కు కూత వేటు దూరములో ఉన్న శ్రీరామ్ నగర్ లో చాలా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అసలు టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నట్లు? అసలు ప్రజలకు టౌను ప్లానింగ్ విభాగముపై నమ్మకము పోతుందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన అక్రమ నిర్మాణాల తీరు మారడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. కనీసం ఫిర్యాదులు అందిన అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన పర్మిషన్లు తుంగలో తొక్కి వారు ఇష్టం వచ్చినట్లు ఆకాశమే హద్దుగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని, శ్రీరామ్ నగర లో 100 గజాలలో మెయిన్ రోడ్డుపై 5'6 అంతస్తులు నిర్మిస్తున్న ఎక్కడ కూడా ఒక్క బిల్డింగు కూడా సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న నిత్యము అటు టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతున్న అక్రమ నిర్మాణాలని తేలిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు తెలిపారు. ఇలా అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతుంటే ఈ అక్రమ నిర్మాణాల మధ్య ప్రజలు జీవించాలంటే పెద్ద ప్రమాదంగా మారుతుందని సరియైన సౌకర్యాలు లేక రాబోవు కాలములో చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని అంటున్నారు. ఇప్పటికే మంచి నీటి కొరత ఏర్పడుతుందని ట్యాంకర్ తో మంచినీటి సరఫరా చేసుకుంటున్నామని వారు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వానికి కూడా రావలసిన ఆదాయం భారీగా గండి పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసిపి, టి పిఎస్, చైన్ మెన్లు అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బోయిన్ చెరువును కప్పేసిన గుర్రపుడెక్క

- -. విజృంభిస్తున్న దోమలు పట్టించుకోని అధికారులు
- స్థానికుల ఆందోళన







**బోయిన్‌పల్లి, మార్చి 11. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలోని బోయిన్ చెరువు పూర్తిగా గుర్రపుడెక్కతో కప్పుకుపోవడంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువు మొత్తం గుర్రపుడెక్క విస్తరించడంతో ఒకవైపు దోమల బెడద, మరోవైపు దుర్వాసనతో స్థానికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో అనేక మంది ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హస్మత్‌పేట్ డివిజన్ పరిధిలో ఉన్న బోయిన్ చెరువు సుందరీకరణ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ చెరువు అభివృద్ధి మాత్రం ఆశించిన స్థాయిలో జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువుకు చుట్టూ బాక్స్ డ్రైనేజీ నిర్మించినప్పటికీ ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు నేరుగా చెరువులోకి చేరుతుండడంతో దుర్వాసన సమస్య కొనసాగుతోంది. ఇటీవల కాలంలో హస్మత్‌పేట్, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్లలో దోమల బెడద తీవ్రంగా పెరిగింది. హస్మత్‌పేట్, అంజయ్యనగర్, మల్లికార్జుననగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, బృందావన్ కాలనీ, హరిజన బస్తీ, మాలా బస్తీ, ఆర్.ఆర్. నగర్, హెచ్ఎఎల్ కాలనీ, సమతానగర్, భవానీనగర్, ముస్లిం బస్తీ తదితర ప్రాంతాల్లో దోమలు విస్తరిస్తుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని చెబుతున్నారు. దోమల నివారణ కోసం చేయాల్సిన ఫాగింగ్ కార్యక్రమాలు కూడా సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్ కార్యాలయాల విభజనలో భాగంగా ఏర్పడిన బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయం పరిస్థితి కూడా దయనీయంగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. సర్కిల్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు జోనల్ కమిషనర్, సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డీఈలు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ తదితర అధికారులు డివిజన్లలో పర్యటించలేదని ఆరోపిస్తున్నారు. కేవలం సమావేశాలతో కాలం గడుపుతున్నారని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. మరోవైపు ఎంటమాలజీ సిబ్బందిని ఇతర సర్కిల్ కార్యాలయాలకు బదిలీ చేయడంతో ఇక్కడ ఫాగింగ్ కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయాయని చెబుతున్నారు. సిబ్బంది కొరత కారణంగా దోమల నియంత్రణ చర్యలు తీసుకోలేకపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులో విస్తరించిన గుర్రపుడెక్కను తొలగించి, పరిసర ప్రాంతాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టి ప్రజలను దోమల బెడద నుంచి రక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పాలిటెక్నిక్ కోర్సుపైన అవగాహన కార్యక్రమం

## - హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకుల మల్లేష్ గౌడ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** నందనవనం పరిధిలో ఉన్న ఏకలవ్య హైస్కూల్ పదో తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్స్ పైన బిజెపి నాయకులు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఆర్థికంగా బలహీన కుటుంబాల విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సులు చాలా ఉపయోగపడతాయని, పాలిటెక్నిక్ చదువు అంటే మూడు సంవత్సరాల్లోనే ఒక వృత్తి నేర్చుకొని స్వయం ఉపాధి లేదా ఉద్యోగం పొందే బంగారు అవకాశం అని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలని, ఆ లక్ష్యానికి పట్టుదల మరియు ఇష్టం తోడైతే విజయం వరిస్తుందని సూచించారు. అదేవిధంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాస్తున్న ముగ్గురు విద్యార్థులకు పరీక్ష రుసుము బిజెపి నాయకులు అందించారు. మరియు పదో తరగతి బోర్డు ఎగ్జామ్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ 27 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ అందించి విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పేద విద్యార్థులకు భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు గౌడ్ , గౌని వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, చందు, గోవర్ధన్ యాదవ్,, నరేష్, రాము, శ్రీకాంత్, మమత, అనురాధ,పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి సమాజంలో గౌరవంగా బ్రతకాలి

## - మల్‌రెడ్డి రాంరెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కందికంటి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లోని గౌడ సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవా రంగంలో అంకితభావంతో పనిచేస్తున్న మహిళల కృషిని గుర్తిస్తూ మహిళా పోలీసులను మరియు జీహెచ్ఎంసీ మహిళా కార్మికులను శాలువా కప్పి సన్మానించారు. సమాజ శ్రేయస్సు కోసం వారు నిర్విరామంగా చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అభినందిస్తూ, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆర్థిక సాధికారత కుటుంబానికి వెలుగుదీపిక వంటిదని, సమాజంలో స్త్రీలు గౌరవంగా జీవించాలంటే విద్యా, ఉపాధి రంగాల్లో వారు ముందుకు రావాలని పేర్కొన్నారు.స్త్రీ శక్తి సమాజానికి బలం అని, స్త్రీ సాధికారతే అభివృద్ధికి మార్గమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను లక్ష్యంగా తీసుకుని ఆడబిడ్డల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన ఆరు నెలల వ్యవధిలోనే మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు హైటెక్ సిటీలో ఇందిరా మహిళా శక్తి బజారు ఏర్పాటు చేసి 140కి పైగా స్టాల్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన గ్రామీణ కుటీర పరిశ్రమల ఉత్పత్తులను మధ్యవర్తులు లేకుండా నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. అలాగే గడిచిన రెండున్నరేళ్లలో డ్వాక్రా మహిళా సంఘాలకు సుమారు 23 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు తెలిపారు. కోటి మహిళలను కోటీశ్వర్లుగా చేసే లక్ష్యంతో మహిళా సంఘాలను పెద్ద వ్యాపారాల్లోకి తీసుకురావడానికి పెట్రోలు బంకులు, బస్సులు, డైరీ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రత్యేక మహిళా బజార్లు వంటి పలు కార్యక్రమాల ద్వారా వారికి ఆదాయం పెరిగే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. కుటుంబానికి ఆధారం, సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న మహిళల శక్తి, సహనం, ప్రేమ, త్యాగం అపూర్వమని కొనియాడారు. విద్యా రంగంలో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. ఎంతో మంది మహిళలు ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత సర్వీసుల్లో చేరి దేశానికి సేవలందిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు అని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రతి మహిళ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో తన జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న గౌడ్ , కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బద్దుల వేణుగోపాల్ యాదవ్ , దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి ; సీనియర్ కాంగ్రెస్ నాయకులు తులసి శ్రీనివాస్ , బబ్బూరి ఆనంద్ గౌడ్ , బేర బాలకిషన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి మెగావత్ గణేష్ నాయక్; నాయకులు కోటగిరి శ్రీనివాస్ గౌడ్ మహిళా నాయకురాలు వసంత , మహిళా పోలీసులు, జీహెచ్ఎంసీ మహిళా కార్మికులు, డాక్టర్ సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఐక్యతకు ప్రతీక

## - ఎమ్మెల్యే కాలే యాదయ్య

## - చేవెళ్లలో ఘనంగా ఇఫ్తార్ విందు



**చేవెళ్ల, మార్చి 11(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందులు సమాజంలో ఐక్యత, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సౌహార్దం, సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా సహనం, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యంగా జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఉపవాస విరమణ చేసి ఆత్మీయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి:

## బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్



**శేరిలింగంపల్లి,మార్చి 11 (ప్రజాజ్యోతి):** అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మియాపూర్ మక్త మహబూబ్ పెట్ బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మక్త మహబూబ్ పెట్ నందు మసీదులో లోని, కిరణ్ జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు కొంచె శివరాజ్ పల్గాన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ…ముస్లిం సహోదరులు పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో చేస్తారని, అన్నారు. ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో ముందస్తు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరుకున్నారు.

# వేం నరేందర్ రెడ్డిని సత్కరించిన సున్నపు వసంతం



**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి);** రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలు వాతో సత్కరించారు. ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని కలసి అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఆయన సేవలు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు కొంతసేపు పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

# రిపోర్టర్‌పై దాడి యత్నం.. కేసు నమోదు

## - అక్రమ ఇసుక రవాణా చిత్రీకరించడంతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై చర్య




**చేవెళ్ల, మార్చి 11(ప్రజా జ్యోతి):** అక్రమ ఇసుక రవాణాను ఫోటోలు తీస్తున్న రిపోర్టర్‌పై దాడికి యత్నించిన వ్యక్తిపై షాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం నాగర్‌గూడ గ్రామం నుంచి రుద్రారం వెళ్లే మార్గంలో పోతుగల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని ఈసీ వాగులో అక్రమంగా ఇసుక డంప్ చేస్తున్నట్లు గుర్తించిన రిపోర్టర్ వాటిని ఫోటోలు చిత్రీకరించారు. ఈ సమయంలో అక్రమ ఇసుక రవాణాలో పాల్గొంటున్న సయ్యద్ అజ్జిమ్ (తండ్రి సయ్యద్ ఖలీల్) అనే వ్యక్తి టీజీ--12ఎ 1772 నంబర్ గల కారులో వెంబడించి రిపోర్టర్‌పై దాడికి యత్నించడంతో పాటు దుర్భాషలాడినట్లు సమాచారం. రిపోర్టర్ అక్కడి నుంచి తప్పించుకుని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంతో పాటు షాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు షాబాద్ ఎస్ఐ శానం సతీష్ కుమార్ దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్యే యాదయ్య శుభాకాంక్షలు



**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు ఈ పదవిలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కాలనీ సమస్యలపై వినతి పత్రం

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** చైతన్యపురి డివిజన్ లోని ఎంసిఎచ్ కాలనీ, సాయి నగర్ కాలనీలలోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిగారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన కాలనీవాసులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే ఒకదాని తరువాత ఒకటి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎం సి ఎచ్ కాలనీ అధ్యక్షులు శ్రీహరి, సాయి నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణ చారీ,లక్ష్మి ,పరందాములు, వేణు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. మరికొన్నిటిని జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి, రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ పంపిణీ

**-డా. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సేవా కార్యక్రమం**

**- టాప్ వచ్చిన విద్యార్థికి రూ.15 వేల బహుమతి ప్రకటించిన కాంజర్ల శేఖర్**



**మొయినాబాద్ : మార్చ్ 11 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డా. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కాంజర్ల శేఖర్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా పాఠశాలలో చదువుతున్న 42 మంది పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ ఐటమ్స్ అందజేశారు. పరీక్షలకు హాజరయ్యే సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం వల్ల వారికి ధైర్యం, ఉత్సాహం పెరుగుతుందని కాంజర్ల శేఖర్ పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మెస్కో హై స్కూల్‌లో చదువుతున్న 28 మంది విద్యార్థులకు కూడా ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 15,000 నగదు బహుమతి అందజేస్తానని కాంజర్ల శేఖర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డా. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మరియు యువకులు పాల్గొన్నారు. మహమ్మద్ అలీ, కంజర్ల సుమన్ కుమార్, బురకాయల రమేష్, మాల స్వామి, పూడూరు ప్రవీణ్ కుమార్, కామరెడ్డి కుమార్, పైలి సుమన్, పూడూరు ప్రసాద్, కుశంగల నవీన్ కుమార్, పూడూరు అన్షల్, గునుగుర్తి చరణ్, కట్టమీద పృథ్వీ రాజ్, కంజర్ల ప్రమోద్, కంజర్ల రోహిత్, గుణుగుర్తి అరుణ్, జెటికేని రోహిత్, జెటికేని రోహన్, కంజర్ల రోషన్, కట్టమీద అన్వేష్, కంజర్ల హనోక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులు, పాఠశాల మరియు సమాజానికి గౌరవం తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు,

# దశల వారీగా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

**-అండర్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన సర్పంచ్ వెంకటేష్ గౌడ్**

**-ప్రజల సహకారంతో బాకారం జాగీర్ అభివృద్ధి నా లక్ష్యం**



**మొయినాబాద్ : మార్చ్ 11 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామాన్ని దశల వారీగా మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో జరుగుతున్న అండర్ డ్రైనేజ్ పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అవసరమైన ప్రాంతాల్లో అండర్ డ్రైనేజ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివశంకర్, కరోబర్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి హాజరై అభివృద్ధి పనులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు,

# వాటర్ మెన్ యాదగిరి సన్మానం

**-సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మడి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఘన సత్కారం**

**-తాగునీటి సరఫరా నిర్వహణలో సేవలకు ప్రశంసలు**



**మొయినాబాద్ : మార్చ్ 11 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని ఖాసీంబౌలి గ్రామంలో వాటర్ మెన్‌గా సేవలందిస్తున్న యాదగిరిని గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మడి రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గ్రామానికి తాగునీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నందుకు ఆయన సేవలను అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు తాగునీరు సమయానికి అందేలా కృషి చేయడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న యాదగిరి సేవలు అభినందనీయమని మడి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఉద్యోగి, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగేందుకు మిషన్ భగీరథ అధికారులు కూడా సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రాజేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ హారిక, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, వార్డు సభ్యులు శివ, చాకలి వెంకటయ్య, విజేందర్ రెడ్డి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా యాదగిరికి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు,

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ పరిధిలోని పద్మనగర్ ఫేస్ –1, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అకోడే. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు, వారి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంత్ రెడ్డి చేతులమిడదిగా జిహెచ్ఎంసి కార్మికులకు చీరలు పంపిణి చేసారు . ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళ అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కె .ఎమ్ గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి . జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నేరాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివ కుమార్, కయ్యుమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ బోర్డులకు ఫైనాన్స్ కమిషన్ నిధులపై రాజ్యసభలో చర్చ

**బోయిన్‌పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి):** దేశంలోని కంటోన్మెంట్ బోర్డులకు ఫైనాన్స్ కమిషన్ నిధుల మంజూరు , ఎన్నికల నిర్వహణ అంశంపై కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ రాజ్యసభలో స్పష్టత ఇచ్చింది. ఫిబ్రవరి 9, 2026న రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ సంజయ్ సేత్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న 29 కంటోన్మెంట్ బోర్డులు కేంద్ర ఫైనాన్స్ కమిషన్ (జఫీజ) నిధులను ఇప్పటికే అందుకున్నాయని ఆయన తెలిపారు. అయితే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కొన్ని కంటోన్మెంట్ బోర్డుల్లో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల మాత్రమే నిధుల విడుదలలో సమస్యలు తలెత్తినట్లు వెల్లడించారు. ఈ విషయంపై ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొన్ని కంటోన్మెంట్ ప్రాంతాల్లోని సివిల్ ఏరియాలను విడదీసి సమీప మున్సిపాలిటీలతో విలీనం చేసే ప్రక్రియను సూత్రప్రాయంగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు కంటోన్మెంట్ బోర్డుల ఎన్నికలు నిర్వహించబడలేదని చెప్పారు. ఈ అంశంపై ఢిల్లీ, తెలంగాణ మధ్యప్రదేశ్ హైకోర్టుల్లో కేసులు విచారణలో ఉన్నట్లు వివరించారు. అయినప్పటికీ కంటోన్మెంట్ బోర్డులకు కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధుల విడుదల కొనసాగుతున్నదని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 29 బోర్డులు నిధులు పొందినట్లు మంత్రి తెలిపారు.

# రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమం ఘనంగా... అంబేద్కర్ నగర్ జామా మసీద్‌లో హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు

**కుత్బుల్లాపూర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి )** రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అంబెద్కర్ నగర్‌లోని జామా మసీద్–ఎ–మొహమ్మదియా వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక అని అన్నారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె . ఎమ్ గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి . జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే రాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివ కుమార్,




కయ్యుమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో ఏఐ ప్రభావంపై చేవెళ్ల విద్యార్థుల పరిశోధన

**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):** భారత విద్యా రంగంలో కృత్రిమ మేధస్సు (ఏ ఐ) పాత్రపై చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.కాం విభాగానికి చెందిన ఆరుగురు విద్యార్థులు పరిశోధన చేపట్టారు. వాణిజ్య విభాగ అధ్యాపకులు జి. మహేందర్ గౌడ్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ అధ్యయనంలో విద్యా వ్యవస్థపై ఏ ఐ ప్రభావం, అవకాశాలు, సవాళ్లను విశ్లేషించారు. విద్యా సమానత్వం, గ్రామీణ–– పట్టణ విద్యా అంతరాలు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలను ఏఐ ఆధారిత సాంకేతికతలు ఎలా పరిష్కరించగలవో పరిశోధనలో వివరించారు. అడాప్టివ్ లెర్నింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్, వర్చువల్ ట్యూటర్ల ద్వారా విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అభ్యాసాన్ని అందించవచ్చని సూచించారు. అదే సమయంలో డేటా గోప్యత, డిజిటల్ డివైడ్, అల్గారిథమ్ పక్షపాతం వంటి సవాళ్లను కూడా పరిశోధన ప్రస్తావించింది. జాతీయ విద్యా విధానం (చీజ్పూ––2020) నేపథ్యంలో విద్యలో సాంకేతిక వినియోగాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని అధ్యయనం సూచించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత పరిశోధన పూర్తి చేసిన విద్యార్థులు, మార్గదర్శకుడు జి. మహేందర్ గౌడ్‌ను అభినందించారు.




# మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

## భరద్వాజ్ కాలనీలో ఘనంగా నిర్వహణ ముఖ్య అతిథులుగా 15వ వార్డ్ కౌన్సిలర్ అప్పల సంధ్య సురేష్ యాదవ్



**మొయినాబాద్ : మార్చ్ 11 (ప్రజా జ్యోతి)** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని భరద్వాజ్ కాలనీలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ వాజిద్, 15వ వార్డ్ కౌన్సిలర్ అప్పల సంధ్య సురేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ.... రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని తెలిపారు. ఈ నెలలో ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా ఆత్మశాంతి, భక్తి భావం పెంపొందుతాయని అన్నారు. సమాజంలో మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా జీవించాలనే సందేశాన్ని ఇలాంటి కార్యక్రమాలు అందిస్తాయని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించడంలో ఇఫ్తార్ విందులు కీలక పాత్ర పోషిస్తాయని, వివిధ మతాలకు చెందిన ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ఎంతో ఆనందదాయకమని వారు అన్నారు. సమాంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని భరద్వాజ్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సలీం భాయ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సమద్, మొయిజ్, సజీద్, సమీర్, సూఫ్యాన్, అయ్యాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు షాబాద్ దర్శన్ రాజేష్ గౌడ్, బాబు ధన్ రెడ్డి, నరేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, మల్లేష్‌గౌడ్, బి. కుమార్, ఎండీ జహంగీర్, నర్సింలు, రవిరాజ్, మహేష్, ఆనంద్, జైపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజేష్, శ్రీకాంత్, బిస్వాల్ తదితరులు పాల్గొని ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు,

# బాలానగర్‌లో రోడ్డు ప్రమాదం: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**బాలానగర్, మార్చి 11(ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలనీకి చెందిన చిట్టిపల్లి అరుణకుమార్, మార్చి 9వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో బాలానగర్ నుండి తన నివాసానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. బాలానగర్ హెచ్‌ఏఎల్ గేటు వద్దకు చేరుకోగానే, అక్కడ నిర్లక్ష్యంగా అతివేగంగా కుడి వైపు నుంచి వచ్చిన కారు (టూ24జు1285) ఢీకొనగా, అరుణకుమార్ రోడ్ పై పడటంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అరుణకుమార్ ను, స్థానికులు వెంటనే అతనిని చికిత్స నిమిత్తం మెడిటెక్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ బుధవారం ఉదయం 3:40 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# పర్యవేక్షణ లోపంతో నాసిరకమైన రోడ్లు

## -నాణ్యత లోపించిన సిసి రోడ్లు పగుళ్ళ



**తాండూరు మార్చ్ 11 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం బెల్కటూరు గ్రామ శివారులో నిర్మించిన సిసి రోడ్డు పనులు నాసిరకంతో నిర్మించడంతో కొద్దికాలంలోనే పగుళ్ళు వచ్చాయి. ప్రభుత్వ నిధులతో నిర్మించిన సిసి రోడ్లు నాణ్యత పాటించక పోవడంతో రోడ్లు కొద్ది కాలంలో నే పాడవుతున్నాయని స్థానిక ప్రజలు గుర్తు చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు ప్రజా ధనం ఖర్చు చేసినప్పటికీ ఇలాంటి రోడ్డు నిర్మిస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.నాణ్యత లేని పనులు చేసిన రాజకీయ నాయకుల ఒత్తిడితో పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిర్మాణ పనుల్లో నాణ్యతను విస్మరిస్తున్నారు. తాండూరు మండలం బెల్కటూరు గ్రామ శివారులో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం మూలంగా కొద్దికాలంలోనే పగుళ్ళు కనిపిస్తున్నాయి .ప్రధానంగ సిసి రోడ్లు, భవనాల నిర్మాణంలో కూడా నాసిరకం సామగ్రి వాడకం, పర్యవేక్షణ లోపంతో పాటు బాధ్యతారాహిత్యం వహిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. కమిషన్లకు అలవాటు పడ్డ అధికారులు నాణ్యత పై నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు.నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కు అయ్యారనే విమర్శలు ఉన్నాయి.

# పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్ అందజేత.

## - కోటపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుందరి అనిల్.






**కోటపల్లి మర్చి 11(ప్రజా జ్యోతి):**కోట్ పల్లి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని హై స్కూల్ పిల్లకు 900 ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ అనిల్ మాట్లాడుతూ కోట్పల్లి మండలంలోని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది అని కోటపల్లి హై స్కూల్ మరియి కేజీబీవి, మోత్కూపల్లి, బర్వాద్, రాంపూర్, ఎన్నారం స్కూల్స్ లకు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పంపిణి చేయటం జరిగింది అని అన్నారు ఇక ముందు వచ్చేది మా ప్రభుత్వమే అని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో రైతు బంధు మజీ అధ్యక్షులు మల్లేశం,ఏయంసి మజీ చెర్మన్ మహేందర్ మజీ వైస్ ఎంపీపీ నర్సింలు,గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్,రవి గౌడ్,లక్ష్మణ్ సంతు,యాకుబ్ అశోక్ మైనోదిన్,వెంకట్ రెడ్డి,దేవా దాస్,పురుషోత్తం,సంగారెడ్డి. వెంకటేష్,మసోదిన్ ,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మోహన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, మార్చి 11 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని కిష్టమ్మ గుడి తండాకు చెందిన మోహన్ నాయక్ ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదరిస్తూ వారికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా మోహన్ నాయక్ ప్రాణాలు కోల్పోయినట్టు ఆరోపించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అలాగే విద్యుత్ శాఖ నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే మోహన్ నాయక్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, కౌన్సిలర్లు జాక్ రవికుమార్, మీదిగడ్డ శ్రీనివాస్,



నరేష్ యాదవ్, వెంకటరామిరెడ్డి, సేవ్య నాయక్, రాఘవేందర్ రెడ్డి, శంకర్ నాయక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ - టెలిగ్రామ్ మరియు ఇతర సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్త వహించాలి

### సోషల్ మీడియా గ్రూప్ ల బాధ్యత ఆ గ్రూప్ అడ్మిన్ దే
### వెంకట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మోమిన్ పెట్ సర్కిల్

**మర్పల్లి మార్చి 12 ప్రజా జ్యోతి** ప్రజల్లో శాంతి భద్రతలు కాపాడుటకు మరియు తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా ఉండుటకు, అన్ని సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ల యొక్క గ్రూప్ అడ్మిన్‌లు క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలి.
గ్రూప్‌లో పంపే ప్రతి మెసేజ్, ఫోటో, వీడియో లేదా సమాచారాన్ని నిజమా కాదా అని ముందుగా ధృవీకరించాలి. తప్పుడు సమాచారాన్ని గ్రూప్‌లో పోస్ట్ చేయకూడదు.కుల మత రాజకీయాల ఆధారంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు లేదా సందేశాలు షేర్ చేయకూడదు. ఏ వ్యక్తి, సమాజం లేదా వర్గాన్ని అవమానించే లేదా ఉద్రిక్తతలు సృష్టించే పోస్టులు పెట్టరాదు. అశ్లీల, అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు, సందేశాలు గ్రూప్‌లో పోస్ట్ చేయకుండా నిరోధించాలి.దేశ భద్రతకు హాని కలిగించే లేదా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేసే పోస్టులు పెట్టకూడదు.ప్రభుత్వ అధికారులు లేదా ప్రజాప్రతినిధులపై మార్ఫ్ చేసిన ఫోటోలు, ఎడిట్ చేసిన వీడియోలు ద్వారా తప్పుడు సమాచారం ప్రచారం చేయరాదు.గ్రూప్‌లో ఎవరు అయినా చట్ట విరుద్ధమైన సమాచారం, వీడియోలు, పోస్టులు పంపినట్లయితే వెంటనే వాటిని తొలగించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి.గ్రూప్ సభ్యుల ద్వారా అనుమానాస్పద లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించే సందేశాలు పంపకుండా జాగ్రత్త పడాలి.గ్రూప్ అడ్మిన్‌లు తమ గ్రూప్‌లో జరిగే కార్యకలాపాలపై పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేయాలి. గ్రూప్‌లో ఇతరులు చట్ట విరుద్ధమైన పోస్టులు పెట్టి, వాటిని అడ్మిన్ నిర్లక్ష్యం చేసినట్లయితే గ్రూప్ అడ్మిన్ బాధ్యత వహించవలసి ఉంటుంది. మత సామరస్యాన్ని భంగం కలిగించే, సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగించే పోస్టులు పెట్టడం కఠినంగా నిషేధం. పై సూచనలను ఉల్లంఘించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, మత / కుల / రాజకీయ విద్వేషాన్ని రెచ్చగొట్టడం, లేదా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు ప్రోత్సహించడం జరిగితే సంబంధిత వ్యక్తులు మరియు గ్రూప్ అడ్మిన్‌లపై భారతీయ న్యాయ సంహిత మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు



## అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నుల పంపిణీ



**కొడంగల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి న్యూస్ :** అమ్మ నాన్న ఫౌండేషన్ కొడంగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. కొడంగల్ మండలము అంగడి రాయచూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అనాథలకు ఎంతో మందికి అండగా నిలబడుతూ సేవా కార్యక్రమాలు చేస్తుండడం జరిగిందని అందులో భాగంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని పౌండేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తెలుపుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచిగ పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణత సాధించి పైచదువులు చదువుకొని ఒక గొప్ప స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు తెలిపారు ఫౌండేషన్ సభ్యులతో కలిసి 55 మంది విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కుటుంబ సభ్యులు జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం , ఊరి పెద్దలు , తదితరులు పాల్గొనడం జరిగిందని తెలిపారు .

## మృతుని కుటుంబానికి పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్పల్లి మార్చి 12 ప్రజా జ్యోతి** మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన పుల్లయ్యవాండ్ల మల్లేశం అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇట్టి విషయం దీ=ా పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న దీ=ా పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూమృత్యునీ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడం జరిగింది ఆర్థిక సహాయాన్ని పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మరియు దీ=ా పార్టీ నాయకులు వార్డు సభ్యులు పెద్దోళ్ల లక్ష్మయ్య, మోముల జాన్ నాయకులు ఎకమామిడి గోపాల్, తలారి రమేష్, వన్మలి సుభాష్, చాపల నాగేష్,పుల్లయ్య వాండ్ల సురేష్, సిరిపురం శ్రీను, పెద్దోళ్ల ప్రభు, తలారి మల్లయ్య పెద్దోళ్ల పాండు తదితరులు మృత్యునీ కుటుంబం సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు

# బి ఆర్ ఎస్ గెలుపు కాంగ్రెస్ మెప్పు

## టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరిన సర్పంచ్ లలితా జైపాల్



**మోమిన్ పేట్ మార్చి 11 (ప్రజాజ్యోతి)** గ్రామ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి నాంది పలికి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో మోమిన్ పేట్ మండల్ సయ్యద్ అలీపూర్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ లలిత జైపాల్ తో పాటు ఉపసర్పంచి మహేశ్వరి మహిపాల్ నారాయణరెడ్డి వెంకట్రెడ్డి బుచ్చిరెడ్డి శ్రీనివాసరెడ్డి రాఘవరెడ్డి సాయి వెంకట్ రెడ్డి మాణిక్ రెడ్డి ప్రభాకర్ ఆశయ ఈశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు పార్టీకి అనుగుణంగా నడుచుకుంటానని అన్నారు టిఆర్ఎస్ పార్టీ లో నిధులు రాక ఇబ్బందులకు గురి అవుతున్నామని కాంగ్రెస్ తీర్థాన్ని పుచ్చుకోవడం జరిగిందని అన్నారు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా ఉంచుకున్న గ్రామ సర్పంచ్ లలితా జైపాల్ పేర్కొన్నారు

# వికారాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య సుడిగాలి పర్యటన





**వికారాబాద్, మార్చి 11(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. బి జె ఆర్ చౌరస్తా నుంచి రామయ్యగూడ వరకు ఇటీవల శుభ్రం చేసిన ఓపెన్ డ్రైన్‌ను పరిశీలించి, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. 23వ వార్డులోని ఆలంపల్లి ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనల ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆలంపల్లి బోనమ్మగుంత దేవాలయ పరిసరాలను, రామ్ మందిర్ ఎదురు, అనంతగిరి రోడ్డులోని లైబ్రరీ పక్కన ఉన్న పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని తెలిపారు. తదుపరి 29వ వార్డులోని మిషన్ కాంపౌండ్‌లో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, కిచెన్ తోపాటు సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, మెను ప్రకారం ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రంసింహా రెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గౌతాపూర్ గ్రామపంచాయతీ సమావేశంలో జిల్లా కలెక్టర్

**-పాఠశాలలో లెక్కల మాస్టర్ గా కలెక్టర్**
**-పారిశుద్ధ్య వ్యవస్థపై నిర్లక్ష్యం చేయొద్దు**
**-మంచినీటి ట్యాంకర్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి**
**-జిల్లా ఆసుపత్రికి తనిఖీ చేసిన కలెక్టర్**
**-రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దు**
**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**





**తాండూరు మార్చ్ 11 ప్రజా జ్యోతి :-** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం రోజు తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచు సృజనఅధ్యక్షతన జరిగిన ప్రజా పాలనా ప్రగతి పై సమీక్ష సమావేశంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలు వంటి వాటిపై సమగ్రంగా చర్చించారు.గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించినా కలెక్టర్ గ్రామ పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల పరిస్థితులపై ఆరా తీశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి, సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చెపడతామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలతో సమన్వయంతో పనులు చేయాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధి ప్రజా సేవల మెరుగుదల కోసం సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఓ తరగతి గదిలోకి నేరుగా వెళ్లిన కలెక్టర్ లెక్కల మాస్టర్ గా విద్యార్థులకు గణితం బోధించి, విద్యార్థులచే చదివించారు. తదుపరి మధ్య హానం భోజనం కోసం ఉపయోగించే కిచెన్ ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు.చెంగోల్ గ్రామ పంచాయతీ పరిది లో మురికి కాలువలను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని సూచించారు. గ్రామంలో చెత్త సేకరణను రోజు తప్పనిసరిగా సేకరించే విదంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలనిఆదేశించారు. అదేవిదంగా తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడి వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటలో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.ఐ సి యు, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్,ఐసిటిసి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను, మహిళా వార్డ్ ను ఆసుపత్రి లోని అన్ని గదులను పరిశీలించారు. ప్రస్తుతం ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని అత్యవసర పరిస్థితిలో ఉపయోగించే ఎమర్జెన్సీ వాహనాలు (అంబులెన్సు )లు ఎన్ని ఉన్నాయని సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహించే డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ కూడ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రిలో శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఆదేశించారు.ఓపి విభాగాన్ని తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మంచినీరు అందించేందుకు మిషన్ బగీరత వాటర్ సప్లై ఉందా, ఆసుపత్రి లో ఉన్న సమస్య ల పై వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధి కారి రేణుకా దేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్, తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి,తహసీల్దార్ తారా సింగ్, తాండూరు ఎం పి డి ఓ విశ్వ ప్రసాద్, సర్పంచ్ లు సృజన, నర్సమ్మ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# వికారాబాద్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**వికారాబాద్, మార్చి11(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చైర్‌పర్సన్ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.చైర్‌పర్సన్ మాట్లాడుతూ తన తోటి మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎకాంబిరి దేవాలయం దగ్గర 20 లక్షల సీసీ రోడ్డు పనులు

**ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీళ్లపల్లి సుధాకర్ రెడ్డి**



**బషీరాబాద్ మార్చి 11 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో ఏకాంబిరి దేవాలయం సమీపంలో రూపాయలు 20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీళ్లపల్లి సుధాకర్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇట్టినిధులు ఎన్ఆర్ జిఎస్ ద్వారా సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ రోడ్డు నిర్మాణంతో దేవాలయానికి వచ్చే భక్తులు మరియు గ్రామ ప్రజలకు రాకపోకలకు సులబాకారం అవుతాయని అన్నారు. దేవాలయం అభివృద్ధి కొరకు ఇంకా ఎమ్మెల్యే ద్వారా నిధులు తీసుకోవచ్చు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ యశ్వంత్,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పెంటప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లను పరిశీలించిన అధికారులు

**-నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు**

**-పంచాయతీరాజ్ శాఖ డీఈ నాగభూషణం**



తాండూరు మార్చ్ 11 ప్రజా జ్యోతి :- సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని పంచాయతీరాజ్ శాఖ డీఈ నాగభూషణం సంబంధిత కాంట్రాక్టర్లను హెచ్చరించారు. మంగళవారం రోజు తాండూరు మండలం ఎల్మకన్న గ్రామంలో చేపట్టిన సిసి రోడ్డు పనులను తాండూరు మండలం ఏఈ నందిని రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణానికి ముందుగానే నేలపై బేస్ సరిగా ఉండేలాగా చూడాలని కాంటాక్టర్లను ఆదేశించారు. అదేవిధంగా ఒక క్యూబిక్ మీటర్ సిసి రోడ్డు నిర్మాణానికి ఆరు బస్తాల సిమెంటు తప్పనిసరిగా వేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణంలో 12 ఫీట్ల వెడల్పుతో నాణ్యమైన సిసి రోడ్డును నిర్మించాలని సూచించారు.

# సర్పంచులు, వార్డు సభ్యులకు నేడు శిక్షణా కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 11( ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గురువారం (మార్చి 12) శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. గౌళి కార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు పాల్గొననున్నారు. శిక్షణా కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన ముఖ్య అంశాలపై ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

### స్థానిక ఎస్సై సత్యనారాయణ



**కొడంగల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో ఈరోజు కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సైబర్ సెక్యూరిటీ, డ్రగ్ అవేర్ నెస్ మరియు రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్. ఐ శ్రీ. సత్యనారాయణ హాజరై వివిధ వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ మోసాల పట్ల ముఖ్యంగా ఎ. పి. కె ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. అదేవిధంగా హెల్మెట్, సీటు బెల్టు ధరించడం తప్పనిసరి అన్నారు. డ్రంకెన్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, డా.ఆర్. శ్రీనివాస్, డా. ఇ. సోమ్లా, డా. రమేష్ బాబు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న రామ మందిరంలో కొలువుతీరు నున్న శ్రీరాముడు

**-తాండూరు ఎమ్మెల్యేకు ఆహ్వానం పత్రికను అందజేసిన కమిటీ సభ్యులు**

**-ఆలయ నిర్మాణంలో అందరు భాగస్వాములమే**

**-లక్ష రూపాయల విరాళం అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





తాండూరు మార్చ్ 11 ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణం ఇందిరానగర్ లోని శ్రీ రామ మందిరం పునర్నిర్మాణాన ప్రతిష్టాపన కార్యక్రమానికి రావాలని కోరుతూ ఆహ్వానం పత్రిక ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అందజేశారు. సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు అవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేసిన ఎమ్మెల్యే తనవంతుగా కూడ లక్ష రూపాయలను విరాళంగా అందజేస్తున్నట్లు చెప్పారు. తాండూరు పట్టణం ఇంద్రనగర్ లో గల శ్రీ రామ మందిరం పునర్నిర్మాణంలో భాగంగా ఈనెల 23నుండి 25 వరకు చేపట్టిన పునం ప్రతిష్టపాన కార్యక్రమం వైభవంగా కొనసాగించాలని సూచించారు. అలాగే 27న జరుగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కౌన్సిలర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రముఖులు వ్యాపారవేత్తలు ప్రజలు, భక్తులు ప్రతి ఒక్కరూ భారీ ఎత్తున పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

# నవీన ఆదర్శ హై స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం







**కొడంగల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి న్యూస్ :**ఘనంగా స్వయం పరిపాలక దినోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థులకు వీడికొల్ల దినోత్సవం.. నిర్వహించిన నవీన ఆదర్శ హై స్కూల్ .. ఇట్టి కార్యక్రమానికి కొడంగల్ ఎస్సై ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పరీక్ష ప్యాడ్లు అందజేశారు.. అలాగే కరాటాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు.. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పదవజూతీవంం అశేవ:- ఘనంగా స్వయం పరిపాలక దినోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థులకు వీడికొల్ల దినోత్సవం.. నిర్వహించిన నవీన ఆదర్శ హై స్కూల్ .. ఇట్టి కార్యక్రమానికి కొడంగల్ ఎస్సై ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పరీక్ష ప్యాడ్లు అందజేశారు.. అలాగే కరాటాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు.. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ సమావేశంలో పదవ తరగతి విద్యార్థి తల్లిదండ్రులకు. విద్యార్థులు తల్లిదండ్రుల పాదసేవ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. కొడంగల్ ఎస్సై ఫౌండర్. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతి పరీక్షలో మంచి మార్కులు తీసుకురావాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు. తరగతి విద్యార్థుల ఫేర్వెల్ సమావేశంలో పదవ తరగతి విద్యార్థి తల్లిదండ్రులకు. విద్యార్థులు తల్లిదండ్రుల పాదసేవ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. కొడంగల్ ఎస్సై ఫౌండర్. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతి పరీక్షలో మంచి మార్కులు తీసుకురావాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు మనోహర్, సురేష్ కుమార్, మరియు స్కూల్ ఫౌండర్ డివి వెంకటయ్య ముదిరాజ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం నెలకొరిగిన వందలాది చెట్లు

**-తాండూరు మండలం చంద్రవంచలో ఘటన**

**-కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యం**

**-పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు!**

**-వాల్టా చట్టానికి తూట్లు**





**తాండూరు మార్చ్ 11 ప్రజా జ్యోతి :-** రోడ్డుకు ఇరువైపులా పెరిగిన భారీ వృక్షాలను విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నేలకొరిగాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందలాది చెట్లను ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ ఏ విధమైన అనుమతులు లేకుండానే చెట్లను తొలగించారు. చెట్లను నరకడం లేదా తొలగించడం చట్టరీత్యా నేరం అనేది అందరికీ తెలిసినప్పటికీ తొందరపాటు నిర్ణయాలతో ఇలాంటి నిర్లక్ష్యమే చేస్తుంటారు. దీనికి సంబంధించి కఠినమైన నిబంధనలు ఉన్నాయి. చెట్లు తొలగించేటప్పుడు సంబంధిత శాఖ అధికారులను సంప్రదించి చెట్టు తొలగించిన తొలగించేందుకు సమగ్ర విచారణ అనంతరం ఒక్క నిర్ణయం తీసుకుంటారు.అలాంటివేవీ ఇక్కడ వర్తించనట్లు రోడ్డుకు ఏపుగా పెరిగిన వేప చెట్లు, ఈత చెట్లు ఏవి అడ్డం వచ్చినా వాటిని సునాయా సంగా నేల కొరిగించారు. వ్యవ సాయ రైతులు సొంత పట్టా భూమిలో ఉన్న చెట్టును తొలగించా లన్న కూడ సంబంధిత రెవెన్యూ, అటవీ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి పొందాలి. ఒక్క చెట్టును తొలగించడం అత్యవసరమైతే, అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. అందుకు నిర్ణీత రుసుము కూడ చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అవేవీ పట్టనట్లు ఇష్టానుసారంగా చెట్లను నేలకొరిగించారు. నిబంధనల ప్రకారం, నరికిన ప్రతి చెట్టుకు బదులుగా నిర్ణీత సంఖ్యలో (సాధారణంగా రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువ) మొక్కలు నాటి సంరక్షించాల్సి ఉంటుంది.ఏవిధమైన అనుమతి లేకుండా చెట్లు నరికితే భారీగా జరిమానా విధించడమే కాకుండా, తీవ్రతను బట్టి జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉన్నట్లు సంబంధిత అధికారుల ద్వారా తెలిసింది.చెట్టును నరకడమే కాకుండా, ఆ కలపను ఒక చోటు నుండి మరో చోటుకు తరలించాలన్నా అటవీ శాఖ అనుమతి తప్పనిసరి ఉంటుంది. ఇంత జరిగినా కూడా సంబంధిత శాఖ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలని పలువురు కోరుతున్నారు.